నమస్తే తెలంగాణ
మెదక్
I | హైదరాబాద్, గురువారం 6 మార్చి 2025 | MEDAK

డాక్టర్ చందును అభినందించిన కేసీఆర్

చేర్యాల, మార్చి 5 : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గుకు చెందిన డాక్టర్ గద రాజు చందును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభినందించారు. తెలంగాణలో దొమ్మెర కులస్తుల సంస్కృతి,సాహిత్య పరిశీలన అనే అంశంపై చందు ఓయూ ప్రొఫెసర్ ఎం.గోనానాయక్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేసి ఇటీవల ఓయూ నుంచి డాక్టరేట్ పొందారు. సంబంధిత సిద్ధాంత తొలి గ్రంథాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చొరవతో కేసీఆర్‌ను కలిసి చందు అంద జేసి పరిశోధన విషయాలను వివరించారు.

కేసీఆర్‌కు తొలి గ్రంథాన్ని అందజేస్తున్న చందు

ఆయన వెంట రాళ్లబండి చందు, బొంగురం జితేందర్‌రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఎల్లాయిపల్లి గ్రామస్తులు

మీ కృషితోనే గండి చెరువుకు నీళ్లు

– హరీశ్‌రావును కలిసిన ఎల్లాయిపల్లి రైతులు, ప్రజలు

సిద్దిపేట, మార్చి 5: మీ కృషి ఫలితంగానే గండి చెరువుకు నీళ్లు వచ్చాయని చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి గ్రామస్తులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు కృత జ్ఞతలు తెలిపారు. బుధవారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఎల్లాయిపల్లి గ్రామస్తులు హరీశ్‌రావును కలిసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. రంగనాయక సాగర్ ద్వారా మీ సొంత ఖర్చులతో కాలువ తవ్వించి, పైపులు వేయించి గండి చెరువు నీళ్లు తెచ్చి ఎన్నో ఏండ్ల తమ కలను సాకారం చేశారని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మీ కృషి వల్ల మార్చిలో కూడా కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లు తమ పంట పొలాలకు వచ్చాయని గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

ఫలించిన హరీశ్‌రావు కృషి

- రంగనాయకసాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం
- ఇటీవల మంత్రి ఉత్తమ్‌కు లేఖ రాసి ఫోన్‌చేసిన హరీశ్‌రావు
- ఎండుతున్న పంటలకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి

రంగనాయక సాగర్‌లోకి విడుదలైన గోదావరి జలాలు

సిద్దిపేట, మార్చి 5: ఓవైపు పంటలు ఎండిపో తుండడం, మరోవైపు రంగనాయక సాగర్‌లో జలాలు అడుగంటుతుండడంతో దిగాలుగా ఉన్న సిద్దిపేట నియోజకవర్గ రైతుల కోసం హరీశ్‌రావు నీటి విడుదలకు కృషిచేసి అన్నదా తల్లో సంతోషాన్ని నింపారు. రంగనాయకసా గర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని ఇటీ వల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. లేఖకు స్పందన లేకపోవ డంతో ఫోన్‌చేసి మంత్రితో మాట్లాడారు. బుధవారం అధికారులు మిడ్‌మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేశారు. హరీశ్ రావు కృషితో 50వేల ఎకరాల్లో ఆయకట్టుకు భరోసా ఏర్పడింది. జలాలు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. హరీశ్‌రా వుకు కృతజ్ఞతలు తెలిపారు.

సాగునీరు అందించాలి

దుబ్బాక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

దుబ్బాక, మార్చి 5: నీరందక పంటలు ఎండి పోతున్నాయని, ప్రభుత్వం స్పందించి సాగు నీటి సమస్య తీర్చాలని కోరుతూ దుబ్బాక మండలం చేర్వాపూర్ రైతులు బుధవారం దుబ్బాక తహసీల్దార్‌కు విన్నవించారు. కొద్ది రోజులుగా చేర్వాపూర్ రైతులు సాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుబ్బాక రామసముద్రం, నల్ల చెరువుల నుంచి నీటిని విడుదల చేసి సమస్య పరిష్క రించాలని రైతులు కోరారు.

మంచి పనులు కొనసాగించాలి

- కాలువల పనులు పూర్తిచేయాలి
- 15 నెలలైనా మేడిగడ్డ పిల్లర్లను ప్రభుత్వం బాగు చేయలేదు..
- మాపై బురదజల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..
- నాకోరిక మేరకే నీటిని విడుదల చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- రంగనాయకసాగర్‌లో నీటి పంపింగ్ పరిశీలన

బీఆర్ఎస్ మీద కోపంతో రైతులకు అన్యాయం చేయొద్దు

రంగనాయకసాగర్ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

రంగనాయకసాగర్‌లోని నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, మార్చి 5: గత ప్రభుత్వాలు ప్రజల కోసం చేసిన మంచి పనులు, పథకా లను అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కొన సాగిస్తేనే ప్రజలకు మంచి జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లోని రంగనాయకసా గర్ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో వరి పంట సాగవుతున్నదని, పంట చేతికొచ్చే సమ యానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతా రని తానే మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేశానన్నారు. అనంతసాగర్ నుంచి టీఎంసీ నీళ్లను రంగనాయకసాగర్‌కు పంపినందుకు మంత్రికి ఈ సందర్భంగా హరీశ్‌రావు కృతజ్ఞ తలు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తున్నదని, ఇది మంచి పరిణామం కాద న్నారు. ఎస్సారెస్పీ స్టేజ్-2లో తుంగతుర్తి, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని, గతంలో ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంట లకు సాగునీటిని అందించామని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో 15 రిజర్వాయర్లు, 203 కి.మీల టన్నెలు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, ప్రెజర్ మెన్‌లు అన్నీ బాగున్నా యని, కానీ.. మేడిగడ్డలో ఒక పిల్లర్ మాత్రమే కుంగిపోతే దాన్ని గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తు న్నాయని, ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటలను కాపాడే అవకాశం ప్రభుత్వానికి ఉందన్నారు. కేసీఆర్ మీద కోపంతోనో, బీఆర్ ఎస్ మీద కోపంతోనో, తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. సిద్దిపేట ప్రాంతంలో 500 నుంచి 1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదని, నేడు రంగనాయకసా గర్ కింద, అనంతగిరి కింద, మల్లన్నసాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా అని ప్రశ్నించారు. కండ్లు ఉండి చూడలేని కబో దుల్లా.. చెవులు ఉండి వినలేని చెవిటి వాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని హరీశ్ రావు విమర్శించారు. కాళేశ్వరం కుంగిందన్న వారు, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలని, తద్వారా రైతులతో పాటు మత్స్యసంపద పెరిగి మత్స్యకారులకు ఆదాయం వస్తుందని ప్రభు త్వానికి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గా లకు మంచి చేసే మేడిగడ్డ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయవద్దని, కాళేశ్వరం తెలంగాణకు వరప్రదా యిని అని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ కండ్లు తెరవకపోతే.. చరిత్ర క్షమించదని హరీ శ్‌రావు అన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నీళ్లివ్వకుంటే హైవేను దిగ్బంధిస్తాం

- కొండపాకకు తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లివ్వాలి
- డీ4 కెనాల్ ద్వారా నీళ్లు వదలాలి
- ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 5: మూడు రోజుల్లో తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి డీ4 కెనాల్ ద్వారా కొండపాక మండ లానికి నీళ్లు వదలకపోతే వేలాది మంది రైతు లతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తా మని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ గజ్వేల్ నియో జకవర్గ ఇన్‌చార్జి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. మండ లంలోని దమ్మక్కపల్లిలో ఎండిపోయిన పంటలతో పాటు నీళ్లు లేని కాలువలను బుధ వారం బీఆర్ఎస్ కొండపాక మండల అధ్య క్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ పాలనలో పచ్చని పొలాలు, గోదావరి జలాలతో నిండు కుండలా ఉన్న కాలువలు.. నేడు కాంగ్రెస్ అసమర్థ పాలనలో పంటలు ఎండిపోయి ఏడారిని తలపిస్తున్నట్లు తెలిపారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగు పడిన దాఖలు లేవని అన్నారు. సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోతుంటే, కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్‌కు చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగు లుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలువకు ఇరువైపులా ఏటా రెండు పంటలకు నీళ్లందాయని, 6వేల ఎక రాల్లో పంట పండేదన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో మొత్తం దుర్భిక్ష పరిస్థితులు ఏర్ప డినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా కొండపాకకు చుక్క నీరు రాలేదన్నారు. రైతులు అధికారుల వద్ద ఎంత మొరపెట్టు కున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేద న్నారు. ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసి వివరించినా చుక్కనీరు వదలడం లేదని వాపోయారు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ నీళ్లను ఉమ్మడి మెదక్ జిల్లా రైతులకు ఇవ్వకుండా.. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండ జిల్లాకు తరలించుకుపోతున్నారని ఆరోపిం చారు. మల్లన్నసాగర్ నుంచి తపాస్‌పల్లి రిజ ర్వాయర్‌కు నీళ్లు అందించడానికి టన్నెల్ పనులు ప్రారంభిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ఆపినట్లు ఆరోపించారు. వెంటనే టన్నెల్ పనులు ప్రారంభించి తపాస్‌పల్లి రిజ ర్వాయర్‌కు నీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కొండపోచమ్మ నుంచి బందారం కెనాల్ ద్వారా దుద్దెడ, కొండపాక, బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా, తిమ్మాపూర్ పరిసర గ్రామాలకు సాగునీరు అందించవ చ్చని తెలిపారు. కేసీఆర్, హరీశ్‌రావుపై కక్ష గట్టి రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. సిద్దిపేట జిల్లాను ఏడారిగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తు న్నదని ఆరోపించారు. కార్యక్రమంలో అనం తుల ప్రశాంత్, ర్యాగల దుర్గయ్య, రాధాకృ ష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్కపల్లిలో నీరులేని కాలువను బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

రామాయంపేటలో కాలిపోయిన మోటర్‌ను పైకి తీస్తున్న రైతులు

రామాయంపేటలో బోరునుంచి తక్కువగా వస్తున్న జలం

అస్తవ్యస్త కరెంట్‌తో కాలిపోతున్న మోటర్లు

- రామాయంపేట ప్రాంతంలో ఎండుతున్న పంటలు
- ఎటుచూసినా నెర్రెలుబారి కనిపిస్తున్న పొలాలు

రామాయంపేట, మార్చి 5: మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో కరెంట్ కష్టాలకు తోడు భూగర్భ జలాలు అడుగంటి యాసంగిలో సాగు చేసిన పంటలు ఎండిపోతుండడంతో రైతులు నారాజ్ అవుతున్నారు. మాటిమాటిక కరెంట్ ట్రిప్ అవుతుండడం, భూగర్భ జలాలు అడుగంటి బోరు మోటర్లు కాలిపోతుండడంతో రైతులపై ఆర్థిక భారం పడుతున్నది. రామాయంపేట మండలంలో యాసంగిలో 14 వేల ఎకరాల్లో రైతులు వరిపంట సాగుచేశారు. ప్రస్తుతం ఎటుచూసినా నెర్రెలు బారిన పొలాలు కనిపిస్తున్నాయి. రాత్రిపూట కరెంట్ ఇస్తుండడంతో పొలాలకు పారకం పెట్టడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామాయం పేట మండలంలోని ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన రైతు బండ మీది రాములుకు చెందిన వరి పంట రెండున్నర ఎకరాల్లో ఎండిపో యింది. పొలం మొత్తం నెర్రెలు బారింది. వరుస తడులు పెడుదామన్నా బోరుబావి నుంచి నీరు తక్కువగా రావడంతో ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వస్తూ పోతుండడంతో బోరు మోటర్లు కాలిపోతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. కరెంట్ రాత్రి 12గంటల తర్వాత త్రీఫేజ్ విద్యుత్ వస్తున్నదని రైతులు తెలిపారు. అప్పులు చేసి పంటలు సాగుచేస్తే తమకు అప్పులే మిగిలేలా ఉన్నాయని రైతులు వాపోతున్నారు.


రామాయంపేట: ఝాన్సీలింగాపూర్‌లో నెర్రెలు బారిన వరి పొలం


సిద్దిపేట రూరల్ మండలం లక్ష్మీదేవిపల్లిలో ఎండిపోయిన వరి పంట


ఝాన్సీలింగాపూర్‌లో ఎండిపోయిన రాములు, స్వామికి చెందిన పొలం

మస్తు బాధల ఉన్నం..

బోరులో నీళ్లు తగ్గడంతో మా పొలమంతా నెర్రెలు బారి ఎండిపోయింది. నాలుగు రోజుల కిందట మా భార్య సిద్ధవ్వ చనిపోయింది. అదే బాధలో ఉన్న మాకు రెండు న్నర ఎకరాల్లో పొలం ఎండిపోవడం మరింత బాధను గురిచేసింది. కరెంట్ ప్రాబ్లమ్, బోరులో నీళ్లు తగ్గడంతో మా పంట ఎండిపోయింది. మాకు ఏమి తోచడం లేదు. ప్రభుత్వం ఆదుకోకపోతే మా బతుకులు ఆగమైతాయి.

– రాములు, స్వామి (తండ్రీకొడుకు), ఝాన్సీలింగాపూర్

720 ఫీట్లు బోరు తవ్వించినా చుక్కనీరు రాలే..

చండూర్‌లోని తన పొలంలో బోరువేయిస్తే చుక్కనీరు రాలేదని చూపుతున్న రైతు శేఖర్

ఇటీవల రెండు బోర్లు తవ్వించాడు. ఒక బోరు 720 ఫీట్లు, మరో బోరు 550 ఫీట్లు తవ్వించినా చుక్కనీరు రాలేదు. రైతు కుమ్మరి శేఖర్ తనకున్న రెండెకరాలతో పాటు మరో మూడెకరాలు కౌలు తీసుకుని యాసంగిలో వరి సాగు చేశాడు. రెండు బోర్లలో భూగర్భ జలాలు అడుగంటడంతో ఐదెకరాల్లో మొత్తం పొలం ఎండిపోతున్నది. పంటను కాపాడుకోవడానికి ఇటీవల రెండుబోర్లు తవ్వించినా చుక్కనీరు రాలేదు. నీరందక వరి పంట పూర్తిగా ఎండిపోతున్నది. రూ.6 లక్షల వరకు అప్పులు అయినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. మంజీరా నదిమీద చండూర్‌లో ఉన్న ఎత్తిపోతల ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి నీళ్లు అందిస్తే మా పొలాలు ఎండిపోయేవి కాదని తెలిపాడు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి ఎత్తిపోతల ప్రాజెక్టు మరమ్మతులు చేయించాలని, చెరు వులు, కుంటలు నింపి పంటలను కాపాడాలని కోరాడు. – చిలిపిచెడ్, మార్చి 5

పంటలు ఎండిపోతుంటే కనిపించడం లేదా..

కొమురవెల్లి తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

కొమురవెల్లి, మార్చి 5: కాంగ్రెస్ నాయకు లకు ఈ ప్రాంతంలో ఎండుతున్న పంట పొలాలు కనపడుతాలేవా అని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టి పల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు జలాలను పంపింగ్ చేసి పొలాలకు సాగునీరు అందించాలని బుధవారం తహసీల్ కార్యా లయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్ వేణు గోపాల్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ.. కొము రవెల్లి, చేర్యాల, మద్దూరు, దూళిమిట్ట మండ లాలకు సాగు, తాగునీరు అందించేందుకు తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను నిర్మించారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పంటలకు నీళ్లందక ఎండిపోతున్నట్లు తెలిపా రు. పొలాలు ఎండిపోతుంటే కాంగ్రెస్ నాయ కులకు కండ్లు కనిపించడం లేదా అని ప్రశ్నిం చారు. ఎండిపోయిన పొలాలకు ఎకరాకు రూ.50వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రవీందర్, నాయకులు కృష్ణారెడ్డి, ప్రశాంత్, తేలు ఇస్తారి, మల్లేశం, బాలకిషన్, భిక్షపతి, యాదయ్య పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంకర్‌లో తరలిస్తుండగా..

- 205 కేజీల గంజాయి పట్టివేత

పటాన్‌చెరు, మార్చి 5: స్మగ్లర్లు సెప్టిక్ ట్యాంకర్‌లో గంజాయి తరలిస్తుండగా ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. బుధవారం పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టుబడ్డ గంజాయిని, నిందితుల వివ రాలు వెల్లడించారు. రూ. 1.02కోట్ల విలువైన 205 కేజీల గంజా యిని పట్టుకున్నారు. అధికారుల వివరాల ప్రకారం.. మహారాష్ట్ర లోని షోలాపూర్‌కు చెందిన దీపక్ నాగ్‌నాథ్‌గోయ్ నారాయణ ఖేడ్‌కు చెందిన భీమ్‌సింగ్ మాధవ్‌తో కలిసి సెప్టిక్ ట్యాంకర్‌లో ఎవ రికి అనుమానం రాకుండా గంజాయి ప్యాకెట్లు పెట్టి తరలిస్తుండగా కొల్లూరులో పట్టుకున్నారు. డీటీఎఫ్ సీఐ దుబ్బాక శంకర్ బృందం ట్యాంకర్ నుంచి 205 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీపక్ నాగ్‌నాథ్‌గోయ్‌ను, భీమ్‌సింగ్ మాధవ్‌ను అరెస్టు చేసి సంగా రెడ్డి కోర్టుకు తరలించారు. ఈ దాడిలో డీటీఎఫ్ సీఐ దుబ్బాక శంకర్, ఎస్సైలు సతీశ్, శ్రీనివాస్‌రెడ్డి, డి.హన్మంత్, కానిస్టేబుళ్లు అంజిరెడ్డి, అరుణజ్యోతి, ప్రభాకర్, శివకాంత్ పాల్గొన్నారు.

పట్టుకున్న గంజాయి, నిందితులను చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

కార్మికులకు అన్యాయం చేస్తామంటే సహించం

- ట్రైడెంట్ యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంజీ రాములు డిమాండ్

ఫ్యాక్టరీలో గ్యాస్ కట్టర్‌తో కట్‌చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్న పరికరాలను చూపుతున్న కార్మికులు

జహీరాబాద్, మార్చి 5: జహీరాబాద్ ప్రాంత రైతు లకు గుండెకాయ లాంటి కొత్తూర్‌లోని ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీలో విలువైన యంత్రాలు, పరికరాలను అను మతి లేకుండా గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంజీ రాములు డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ చుట్టూ రేకులతో కంచెను ఏర్పాటు చేసి వారం రోజు లుగా డెల్టా కంపెనీకి చెందిన వ్యక్తులు ఫ్యాక్టరీలోని విలువైన పరికరాలను గ్యాస్ కట్టర్లతో కట్‌చేసి రాత్రి పూట తరలిస్తున్నారనే విషయం తెలుసుకున్న ఎంజీ రాములు కార్మికులతో కలిసి బుధవారం ఫ్యాక్టరీని సందర్శించారు. అనంతరం అక్కడే విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ ఎన్‌సీ ఎల్‌టీ కోర్టు పరిధిలో ఉందని, ఎలాంటి అనుమతి లేకుండా యాజమాన్యం ఫ్యాక్టరీలోని పరికరాలను డెల్టాకు చెందిన వ్యక్తులతో తరలిస్తున్నదని ఆరోపిం చారు. ఈ ఫ్యాక్టరీలో 154 మంది కార్మికులు పనిచేస్తు న్నారని, వారికి 23 నెలలకు సంబంధించిన రూ.7 కోట్లకు పైగా వేతనాలు చెల్లించాల్సి ఉందన్నారు. పీఎఫ్ కింద రూ. కోటి వరకు చెల్లించాల్సి ఉందన్నారు. ఫ్యాక్ట రీలో క్రషింగ్ సీజన్‌ను ప్రారంభిస్తామని చెప్పి, ఆ తర్వాత యాజమాన్యం క్రషింగ్ చేయకుండా మాట తప్పిందన్నారు. గత నవంబర్ నుంచి కార్మికులకు సగం వేతనాన్ని ఇస్తామని చెప్పి చెల్లించడం లేదని, దీంతో కార్మికులు ఫ్యాక్టరీకి రాకపోవడంతో యాజ మాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపిం చారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ఫ్యాక్టరీ నుంచి చిన్న ముక్క కూడా తరలించేందుకు వీలు లేదని తెలిపారు. కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కార్మికులతో కలిసి ఆందోళనలు చేస్తామని ఎంజీ రాములు హెచ్చరించారు.

ఫ్యాక్టరీలో విలేకరులతో మాట్లాడుతున్న కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంజీ రాములు

అలైన్‌మెంట్ మార్చాలి

- చిన్నగుండవెల్లి రైతులు ఆందోళన

ఆందోళన వ్యక్తం చేస్తున్న చిన్నగుండవెల్లి రైతులు

సిద్దిపేట, మార్చి 5: సూర్యా పేట-సిరిసిల్ల జాతీయ రహ దారి నిర్మాణం కోసం చేప ట్టిన భూసేకరణ సర్వేను నిలిపివేయాలంటూ రైతులు ఆందోళన చేశారు. సిద్దిపేట రూరల్ మండ లం చిన్నగుండవెల్లికి చెందిన రైతులు జాతీ య రహదారి అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. బుధవారం భూసేకరణ కోసం గ్రామానికి వచ్చిన రెవెన్యూ అధికారు లకు తమ భూములు ఇవ్వమని, అలైన్ మెంట్ మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. భూసేకరణ కోసం రెవెన్యూ అధికా రులు పోలీసులతో రావడంతో రైతులు ఉలి క్కిపడ్డారు. పోలీసులతో కలిసి సర్వేకు రావ డంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిచె ప్పారు. సిద్దిపేట రూరల్ మండల తహసీ ల్దార్ రైతులతో చర్చలు జరిపారు. ఎన్‌హెచ్ నంబర్ 365/బీ రహదారి కోసం చిన్నగుం డవెల్లిలో కిలోమీట మేర భూసేకరణ పూర్త యిందని తెలిపారు. ఐదు కిలోమీటర్లకు 2.5 కిలోమీటర్ల మేర సర్వే పూర్తిచేసినట్లు తహసీ ల్దార్ చెప్పారు. తాము అలైన్‌మెంట్ మార్చా లని గతంలో కలెక్టర్ వినతి పత్రం అందించా మని, దానిపై పూర్తి నిర్ణయం వచ్చే వరకు సర్వే ఆపాలని రైతులు డిమాండ్ చేశారు.

భూమిపోతే ఎట్లా బతకాలి..

ఉన్న ఎకరం భూమిలో 32 గుంటలు రోడ్డు కోసం పోతున్నది. దాని మీద ఆధారపడి బతు కుతున్నాం. ఇప్పుడు రోడ్డు కోసమని మా భూమి తీసుకుంటే మేము ఎట్లా బతకాలి. ప్రభుత్వం అలైన్ మెంట్ మార్చి మాకు న్యాయం చేయాలి.

– జితేందర్‌రెడ్డి, రైతు, చిన్నగుండవెల్లి